మహబూబ్‌నగర్
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## నేడు పెద్దమందడికి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాక

**పెద్దమందడి, నవంబర్ 9, ప్రభాతవార్త :** నేడు పెద్దమందడి మండల కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరవుతున్నట్లు మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు సత్యారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని పలు అభివృద్ధి పనులను ప్రారంభం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నూతన గ్రామపంచాయితీ భవనం, వరి కొనుగోలు కేంద్రం, పెద్ద డ్రైనేజీ కాలువ, సీసీ ఆయుష్ దావఖాన, ఏపీజీవీబీ బ్యాంక్ భవనం ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా రైతు బంధు అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి తో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు, గ్రామ ముఖ్య కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.


విలేకరులతో మాట్లాడుతున్న సత్యారెడ్డి

## కళ్యాణమంటప నిర్మాణ పనులను పరిశీలించిన దేవాదాయశాఖ ఛీఫ్ ఇంజనీర్

**దేవరకద్ర, నవంబరు 9, ప్రభాతవార్త :** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటశ్వరదేవస్థానం వద్ద దాదాపు రూ. 2 కోట్లతో చేపడుతున్న కళ్యాణమంటపం నిర్మాణ పనులను దేవాదాయశాఖ ఛీఫ్ ఇంజనీర్ సీతారాములు పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ ఛీఫ్ ఇంజనీర్ సనుల నాణ్యతను స్వయంగా తిరిగిచూసి పరిశీలించారు. దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, ఈఓ పురేందర్‌కుమార్‌ను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, ఈఓ పురేందర్‌కుమార్, ఎస్‌ఈ మల్లికార్జున్‌రెడ్డి, డీఈ వివిఎస్ శర్మ, ఆర్కిటెక్చర్ కుమార్,శ్రీనివాసులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న దేవాదాయశాఖ ఛీఫ్ ఇంజనీర్

## హైకోర్టు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా గంధం విష్ణుమూర్తి నియామకం

**వనపర్తి టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త :** వనపర్తి ముద్దుబిడ్డ గంధం విష్ణుమూర్తి ఇటీవల హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులయ్యారు. వనపర్తి నివాసి అయిన గంధం విష్ణుమూర్తి అరుదైన గౌరవం దక్కించుకోవడం ఆనందంగా ఉందని వనపర్తి దళిత అభివృద్ధి సంఘం నాయకులు ఆయన కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా విష్ణుమూర్తికి ఆయన న్యాయవాద పటిమకు, ప్రతిభకు నిదర్శనమని దళిత జాతికి ఎంతో గర్వకారణమని ప్రత్యేకించి వనపర్తి దళితవాడ నుండి ఒక ఆణిముత్యం హైకోర్టులో గొప్ప స్థానానికి ఎదగడం ఎంతో గర్వకారణంగా ఉందని విష్ణుమూర్తికి అభినందనలు తెలిపారు. వనపర్తి ప్రజలు ఎవరైనా హైకోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులైన విష్ణుమూర్తి సేవలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం గంధం విష్ణుమూర్తి హైకోర్టులో ప్లీడర్ గా నియమితులైనందుకు ఈ ప్రాంతానికి తన వంతు సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి ప్రభుత్వ విప్ అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## పేదలకు న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగిస్తాం

**అమరచింత, నవంబర్ 9, ప్రభాతవార్త :** ఇండ్లులేని పేదలకు ప్రభుత్వం పట్టాలిచ్చి 25 ఏండ్లు గడుస్తున్న ప్రభుత్వం స్థలం చూపడం లేదని ప్రభుత్వం దిగివచ్చి పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని సీపీఎం మండల నాయకులు ఎస్.అజయ్ అన్నారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని దుంపాయి కుంటలో జరుగుతున్న గుడిసెల పోరాటాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు పట్టాలిచ్చి 25 ఏండ్లు అయిన స్థలం చూపకుండా ప్రభుత్వ అధికారులు కాలయాపన చేశారని ఇప్పటికైనా ప్రభుత్వం హద్దులు చూపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టాలు పొందిన లబ్దిదారులు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని 63రోజులుగా ఉద్యమం కొనసాగిస్తున్న పేదలకు సీపీఎం పార్టీ సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. పేదలు ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాల ఆయన పిలుపునిచ్చారు. సీపీఎం నాయకులు బి.వెంకటేష్, శ్యామ్‌సుందర్, బుచ్చన్న, విజయ్, తదితరులు పాల్గొన్నారు.


అమరచింతలో కొనసాగుతున్న గుడిసెల పోరాటం

## పేద విద్యార్థికి ఉప్పల ట్రస్ట్ అండ

**వెల్దండ, నవంబర్ 9, ప్రభాతవార్త :** వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఈదమ్మబం డతాండకు చెందిన గిరిజన విద్యార్థి లక్పతీనాయక్ సంగారెడ్డిలోని ఎమ్ఎన్ఆర్ మెడికల్ కళాశాలలో సీటు సంపాదించాడు. నిరుపేద విద్యార్థి మెడికల్ సీటు సాధించడంతో లక్పతీనాయక్‌ను అభినందించి ఉన్నత చదువులకు అండగా నిలుస్తూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తరుపున రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులకు ఎలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న చేయూతనందిస్తానన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాజాసింగ్, డాక్టర్ ఎస్పీసింగ్, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న ఉప్పల వెంకటేష్

## ఎస్ఐ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**వెల్దండ, నవంబర్ 9, ప్రభాతవార్త :** టీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శ్రీనివాస్‌ను టీఆర్ఎస్ పార్టీ యూత్‌వింగ్ అధ్యక్షులు జంగిలి యాదగిరి మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాల తో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు బాలకృష్ణ ముదిరాజ్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, గజిని శ్రీను, ప్రసాద్, లింగం, రఘుగౌడ్, ఆంజనేయులు, గణేష్, చాణిక్యతో పాటు ఉన్నారు.



## స్వయం ఉపాధితో యువత రాణించాలి

**కల్వకుర్తి, నవంబర్ 9, ప్రభాతవార్త :** యువత స్వయం ఉపాధితో రాణించాలని కల్వకుర్తి టీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా చిగుళ్లపల్లి సతీష్ నూతనంగా ఏర్పాటు చేసిన మహంకాళి ఎల్ఈడీ లైట్స్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి బృంగి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిలో రాణిస్తూ పది మందికి ఉపాధి కల్పించాలన్నారు. ఉద్యోగ కల్పనలోనే కాకుండా స్వయం ఉపాధిపై యువత ఆసక్తి కనబరిచి ఉన్నతంగా రాణించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, ఏజాస్, గోరటి శ్రీనివాసులు, నాయకులు చిన్న రాంరెడ్డి, సాబేర్, సుధాకర్, ఆంజనేయులు, వెంకటేష్, దున్న సురేష్, శివ, పరుశరాం తదితరులు ఉన్నారు.

## ఇంటి గ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనుల పరిశీలన

**కల్వకుర్తి, నవంబర్ 9, ప్రభాతవార్త :** కల్వకుర్తి పట్టణ పరిధిలోని మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా నూతన అంగు అర్భటాలతో నిర్మాణమవుతున్న ఇంటిగ్రేటెడ్ సమీకృత మార్కెట్ నిర్మాణం చేపడుతున్నామన్నా రు. పనులను నాణ్యతగా, త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, డీఈ, మున్సిపల్ ఏఈకి సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలునాయక్, డీఈ శ్రీనివాస్, ఏఈ శివకృష్ణ, క్రాంతికుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎడ్మ సత్యం

**ఐమాక్స్ లైట్ల పరిశీలన :** కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని శివాజీచౌక్, గచ్చుబావి శివాలయం వద్ద ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకై మున్సిపల్ ఏఈ శివకృష్ణతో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. త్వరలోనే పలు కూడలిలో ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేసి కల్వకుర్తి ప్రాంతం వెలుగులు విరజిల్లేలా చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌గౌడ్, మున్సిపల్ సిబ్బంది క్రాంతి, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## కౌకుంట్లలో చెరువులలో చేపపిల్లల విడుదల



**దేవరకద్ర, నవంబరు 9, ప్రభాతవార్త :** దేవరకద్ర మండలం కౌకుంట్లలోని పెద్దచెరువు, తుమ్మల్‌చెరువులలో బుధవారం చేపపిల్లలను విడుదల చేశారు. జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,సర్పంచ్ స్వప్న కిషన్‌రావు, మత్యసహకార సంఘం సభ్యుల అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మత్యసహకార సంఘానికి జీవనోపాధికి దాదాను లక్షకు పైగ చేపపిల్లలను ఉచితంగా అందజేయడ జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ యంపీపీ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి, వార్డుసభ్యులు రవీందర్‌రెడ్డి, మత్యసహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దేవరకద్రలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల

## 11 గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**దేవరకద్ర, నవంబరు 9, ప్రభాతవార్త :** దేవరకద్ర మండలంలో బుధవారం దాదాపు 11 గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్‌లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని నాగారం, పెద్దరాజమూర్, గూరకొండ, బస్వాపూర్, బలుసుపల్లి, డోకూర్, జీన్గరాల, గోపన్‌పల్లి, కౌకుంట్ల, రేకులంపల్లి, దేవరకద్ర గ్రామాలలో ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రాథమిక వ్యవసాయ సహకారసంస్థ,ఐకేపిల అధ్వర్యంలో ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ ప్రసంగించారు. దేశానికి అన్నం పెట్టే ధాన్యాగారంగా తెలంగాణ భాసిల్లుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో అన్ని రంగాలలో తెలంగాణ అభివృద్ధి చెందిదన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. అలాగే రైతులతో యంపీపీ మాట్లాడి అన్ని సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్, వైస్ యంపీపీ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, దేవరకద్ర పీఏసిఎస్ చైర్మెన్ డోకూర్ నరేందర్‌రెడ్డి, రైతు సమితి అధ్యక్షుడు కొండారెడ్డి, యంపీటీసీ కిష్టన్న, సర్పంచులు స్వప్నకిషన్‌రావు, శ్యాసుందర్‌రెడ్డి, శివరాజ్, నాయకులు ఉప్పరిసత్యం, భాస్కర్‌రెడ్డి, కొండ శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రాజ్, వెంకటేశ్, బాలస్వామి, బీసు శ్రీనివాస్‌రెడ్డి, ఎక్బాల్‌భాష, బ్యాంకు సీఈఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మహిళలకు, బాలికలకు రక్షణ లేదు

**వనపర్తి టౌన్, నవంబర్ 9, ప్రభాతవార్త :** వనపర్తి పట్టణంలో బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు వారణాసి కల్పన ఆధ్వర్యంలో ఏఎస్పీ షాకీర్‌హుస్సేన్‌కి వినతిపత్రం అందజేశారు. సోమవారం వనపర్తి పట్టణా నికి చెందిన కమ్మరి వీధిలో ఉన్నటువంటి వరలక్ష్మీ అనే మహిళ హత్యకుగురైందని, నిందితులు ఎంతటివారైనా సరే వదిలిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ రాష్ట్ర అధికార ప్రతినిధి, వనపర్తి జిల్లా మహిళా మోర్చ, ఇన్చార్జి యమునా పాఠక్ మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో ఒక మహిళను కిరాతకంగా చంపడం దారుణమని నేరస్తులు ఎవరైనా కఠినంగా శిక్షించాలన్నారు. తెలంగాణలో మహిళలకు, బాలికలకు రక్షణ లేకుండా పోయిందని అత్యాచారాలు హత్యలు పెరుగుతున్నాయని వాటిని నివారించడం కోసం మహిళ పోలీసు సిబ్బందిని పెంచి షీటీం లను పెంచాలని మహిళలకు రక్షణ కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చ కార్యదర్శి జ్యోతిరమణ, రెండవ వార్డు కౌన్సిలర్ రమాదేవి, ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ, ప్రధాన కార్యదర్శులు అశ్విని, రాధ, కవిత, కార్యదర్శి సరోజ, బచ్చిరాములు, తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక హక్కులకు ముప్పుగా కేంద్ర పాలన

### - ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్

**పెబ్బేరు, నవంబర్ 9, ప్రభాతవార్త :** కార్మికుల హక్కులకు ముప్పుగా కేంద్ర పాలన తయారైందని ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీరామ్ విమర్శించారు. బుధవారం పెబ్బేరు మండల కేంద్రంలో ఏఐటీయుసీ కార్యాలయంలో నవంబర్ 16,17వ తేదీలలో ఆత్మకూరులో జరగనున్న ఏఐటీయుసీ జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసి, కార్మికుల ను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత కార్మికుల భద్రత కల్పించడం లేదన్నారు. దశాబ్దాలుగా పోరాడి కార్మికులు సాధజంచుకున్న హక్కులకు కూడా నరేంద్ర మోదీ ప్రభుత్వం తూట్లు పొడించిందన్నారు. స్వేచ్ఛా వ్యాపారం పేరుతో శ్రమ దోపిడి చేస్తుందన్నారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికులకు హక్కులు లేకుండా చేశారన్నారు. 1886లో పోరాడి సాధజంచుకున్న రోజుకు 8గంటల పని కాలాన్ని 12 గంటలకు పెంచే కుట్ర చేస్తోందని పేర్కొన్నారు. ఎర్రజెండా మాత్రమే అండగా ఉంటుందన్నారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, స్వీపర్లకు, మిషన్ భగీరథ వర్కర్లకు రూ.26వేలు కనీస వేదనం ఇవ్వాలన్నారు. ప్రమాద భీమా, ఆరోగ్య భీమా, ట్రావెలింగ్ అలవెన్సులు, ఐడెంటిటీ కార్డులు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జిల్లాలో 14 మండలాల ఏఐటీయుసీ అనుబంధ కార్మిక సంఘాల హమాలీ, మార్కెట్ యార్డుల హమాలీలు తదితతర రంగాలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పరిష్కారానికి భవిష్యత్తు పోరాట ప్రణాళికను జిల్లా మహాసభలు రూపొందించడం జరుగుతుం దన్నారు. ఏఐటీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఎస్ బోస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహ ముఖ్య అతిథులుగా మహాసభల్లో పాల్గొంటారని నవంబర్ 16వ తేదీ 11 గంటలకు ఆత్మకూరు మండల కేంద్రం మార్కెట్ యార్డ్ నుంచి ర్యాలీ ప్రారంభమై ఎంజి గార్డెన్ ఫంక్షన్‌హాల్ కు చేరుకుంటుందాన్నారు. అక్కడ ఏఐటీయుసీ అరుణ పథకాన్ని ఆవిష్కరిస్తారని బహిరంగ సభ ఉంటుందన్నారు. ఏఐటీయుసీ నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులను, కార్యవర్గాన్ని ఎన్నుకుంటాకని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు పెద్ద మొగులయ్య, బిక్ష రాములు, రాజు, ఈర్లదిన్నె కృష్ణయ్య, పాపన్న, బతుకుల రాములు, రామకృష్ణ, షుగర్ రాములు, గొర్ల వెంకటయ్య, సహదేవుడు, తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఏఐటీయుసీ నాయకులు

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 9, ప్రభాతవార్త :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని, ఓటు హక్కును కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ సూచించారు. బుధవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వరకు ఓటరు నమోదు అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ఓటరు జాబితా ముసాయిదా సిద్ధం చేసి బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో (290)పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు 2లక్షల37వేల11 మంది ఓటర్లుగా నమోదు అయినట్లు ఆయన వివరించారు. జాబితాలో ఏవైనా మార్పు లు ఉన్నట్లైతే వెంటనే ఫామ్ 6బి,7,8 ద్వారా సవరించుకోవాలని ఆయన సూచించారు. ఎలాంటి పొర పాట్లకు తావివ్వకుండా ఖాచ్చితమైన వివరాలు నమోదు చేసి, ఓటరు జాబితాను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియపై గ్రామ, పట్టణ స్థాయిలలో అవగాహన కల్పించి, జాబితాను త్వరగా పూర్తి చేయాలని, 1/1/2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6 వినియోగించి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి, ఫారం 6-బి ద్వారా ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని, ఫారం -8 ద్వారా మార్పులు సవరణ, ఇంటి చిరునామా వివరాలు, దివ్యాంగులుగా గుర్తింపు వంటివి సవరించుకోవాలని ఆయన తెలిపారు. ఓటరు నమోదుకు, ఆధార్ అనుసంధానం చేయడంలో అధికారులు, విద్యార్థులు సమన్వయంతో పక్కాగా ఓటరు జాబితా రూపొందించాలని 100% ఓటరు నమోదు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఐఓ జాకీర్‌హుస్సేన్, డీఈఓ రవీందర్, డీపీఆర్ఓ రషీద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మద్దిలెటీ, ఎలక్షన్ అధికారి రమేష్, జిల్లా అధికారులు, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, సైన్స్ అధికారి శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


జెండా ఊపీ ర్యాలీని ప్రారంభించిన అదనపు కలెక్టర్


## చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

### - మున్సిపాలిటీ అధికారులకు వినతి

**అమరచింత, నవంబర్ 9, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలవ కేటాయించాలని చాకలిఐలమ్మ విగ్రహ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అమరచింత మున్సిపాలిటీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విగ్రహం ఏర్పాటు కొరకు మున్సిపాలిటీ అధికారులు చొరువ తీసుకొని ప్రభుత్వ స్థలంలో విగ్రహం ఏర్పాటు స్థలం చేయాలని ఉత్సవ కమిటీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎస్.తాయ్ కుమార్, కార్యదర్శి ఎస్.మధు, కోశాధికారి వెంకటేష్, సలహాదారులు ఎస్.విజయ్, ఎస్.శ్రీనివాస్, రాయప్ప, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన షెడ్డు నిర్మాణానికి భూమి పూజ

**మల్దకల్, నవంబర్ 9, ప్రభాతవార్త :** బుధవారం గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో నూతన అన్నదాన సత్రం నిర్మాణానికి భూమి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా వేద బ్రాహ్మణులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర(తిమ్మప్ప) స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వాకి ఆశీస్సులు పొందడం జరిగింది. మాజీ ఎంపీపీ తెరాస పార్టీ నాయకులు సత్యరెడ్డి ఆధ్వర్యంలో రూ. 15లక్షల వ్యయంతో అన్నదాన సత్రం నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో రాష్ట్రంలో ప్రసిద్ది చెందిన పుణ్యక్షేత్రం మల్దకల్ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం జాతరికి నలు మూలల నుంచి వేలాది మంది భక్తులు వస్తారు వారికి కావాల్సిన సౌకర్యాలను దేవాలయలో కల్పించే విధంగా జరుగుతుందని అన్నారు. అదే విధంగా ప్రతి అమావాస్య, పెళ్లిలో శుభకార్యాలు జరుపుకునేటప్పుడు పేద ప్రజలకు ఎలాంటి కలకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా అన్నదాన సత్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ లు ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్, పీఏసీఎస్ చైర్మెన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ లు వీరన్న, సుదర్శన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ యాకోబ్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకన్న, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, పీఏఈసీఎస్ వైస్ చైర్మెన్ విష్ణు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ సవారన్న, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు సింగిల్‌విండో డైరెక్టర్స్, కార్యకర్త లు తదితరలు పాల్గొన్నారు.


శాలువా కప్పి ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న పూజారులు

## వెదజల్లే పద్ధతిలో వరి పంటసాగులో ఖర్చు తక్కువ

### - ఏడీఏ సక్రియ నాయక్

**ఇటిక్యాల, నవంబర్ 9, ప్రభాతవార్త :** వెదజల్లే పద్ధతిలో వరి పంటను సాగు చేస్తే రైతులకు తక్కువ ఖర్చులు వస్తాయని వ్యవసాయశాఖ ఏడీఏ సక్రియ నాయక్ రైతులకు వివరించారు. బుధవారం మండల పరిధిలోని వేముల కోదండపురం, మునగాల, పుటాన్‌దొడ్డి తదితర గ్రామాల్లో అలంపూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సక్రియ నాయక్ వరి పంట పొలాలను పరిశీలించారు. అదే విధంగా ఖరీఫ్ లో సాగు అయిన పంటలను ముఖ్యంగా పత్తి, మిరుప, కంది, వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరి పంటను సంప్రదాయ పద్దతిలో కాకుండా నేరుగా విత్తనం వెదజల్లే పద్ధతి లేదా గొర్రు ద్వారా సాగు చేయు విధానం వలన రైతులకు చాలా ప్రయోజనాలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో అక్కడక్కడ కొంత మంది అభ్యుదయ రైతుల పొలాల్లో మెరుగు వెదజల్లే పద్దతిని రైతుల ద్వారా సాగు చేయించడం జరిగిందన్నారు. మునగాల గ్రామంలో జడ్పీటీసీ హనుమంత్ రెడ్డి మరి కొంత మంది రైతులను తీసుకెళ్లి పంటలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం పంట పొట్ట దశలో ఉందని మామూలు పద్దతుల కంటే ఒక కుదురుకు 40 నుంచి 50 వరకు పిలకలు వచ్చినట్టు గమనించడం జరిగిందపి ఏడీఏ వివరించారు. అంతేకాక పై పద్దతిలో వరి సాగు చేయడం వలన ఒక ఎకరానికి రూ.8వేల నుండి 10వేల వరకు సాగు ఖర్చు తగ్గుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజు, బుచ్చన్న, రవి, స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


వరి పంట పొలాలను పరిశీలిస్తున్న ఏడీఏ సక్రియ నాయక్

## ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యం : దానం నాగేందర్, పి. విజయారెడ్డి

**ఖైరతాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త :** చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఆరోగ్యవంతంగా ఉండాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ పి.విజయారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం ఖైరతాబాద్ ప్రాంతంలోని రాజ్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి వారు హాజరు అయ్యారు. ఉచితం కంటి వైద్య శిబిరాన్ని అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యులు, సిబ్బంది, ఎఎన్ఎం ఆశావర్కర్లు, నాయకులు, అభిమాన కార్యకర్తలు స్థానికంగా ప్రజలు, ప్రభుత్వశాఖలకు చెందిన వారు ప్రభృతులు ఉన్నారు. ప్రధానంగా కంటి వైద్య శిబిరంలో కంటిశుక్లాలు, కంటి చూపులు, గ్లాకోమ పరీక్షలు, కంటి రెటినా పరీక్ష, డయాబెటిస్ రొటినో పతి పరీక్షలు, తదితర వంటివి చేయడం జరిగింది. ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు అంతకుముందు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలు బస్తీల పెద్దలు, వివిధ సేవాసంస్థల వారు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**కంటోన్మెంట్, నవంబర్ 9, ప్రభాతవార్త :** ఆర్టీసి ఉద్యోగుల పిల్లలు చదువుతో పాటు క్రీడా రంగాలలో ప్రతిభకనబర్చాలని కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాంమోహన్ సూచించారు. సి.ఎన్.టి డిపోలో ఏ.డి.సి.గా పనిచేస్తున్న పబ్బ శ్రీనివాస్ కూతురు పి.నిపునిత ఆబిడ్స్‌లోని రోజరి కార్మెట్ హై స్కూల్‌లో 10వ తరగతి చదువుతుంది. ఇటీవల విజయ నగర్ కాలనీలోని జిహెచ్ఎంసి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో నిపునిత ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించినందుకు బుధవారం కంటోన్మెంట్ డిఎం రాంమోహన్, అసిస్టెంట్ మేనేజర్ సుఖేందర్ రెడ్డి, ఏడిసి శ్రీనివాస్, నిపునితను అభినందించారు.



## ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు కృషి

**కంటోన్మెంట్, నవంబర్ 9, ప్రభాతవార్త :** విద్యుత్ తీగలకు ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు తన వంతు కృషి చేస్తానని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. బుధవారం పవన్ విహార్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విద్యుత్ సమస్యపై కాలనీ వాసులు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తెచ్చారు. విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా, విద్యుత్ సరఫరాలో అంతరం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని జంపన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ చౌదరి రావు, ఉపాధ్యక్షులు ఆర్.కె.తివారి తదితరులు పాల్గొన్నారు.



తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని జంపన ప్రతాప్ దృష్టికి తెస్తున్న కాలనీ వాసులు

## పది లక్షలతో నూతన డ్రైనేజీ లైన్ పనులు ప్రారంభం

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త :** నల్లకుంట డివిజన్‌లోని సత్యానగర్‌లో పది లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీలైన్ పనులకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పొరేటర్ అమృతతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన సత్యానగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కాలనీ పారిశుధ్య సరిగా లేదని, దోమల బాధ ఎక్కువైందని, కాలనీలో ప్రహరి గోడ నిర్మించాలని, రాత్రి పూట పోలీస్ పెట్రోలింగ్ వాహనం తిరగడం లేదని స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అన్ని సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మేడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న కాలేరు వెంకటేష్, అమృత

## బ్రెయిన్‌లో ఫేస్‌మేకర్ సర్జరీపై సదస్సు

**హైదరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త :** జన్యుపరంగా, వాతావరణ మార్పుల వల్ల ఇతర కారణాల వల్ల వణకడం, పార్కిన్సన్స్ వ్యాధితో బాధపడుతున్న వారికి మెదలో అమర్చే బ్రెయిన్ ఫేస్‌మేకర్ సర్జరీలో సరికొత్త మార్పులు వచ్చాయని న్యూరాలజిస్ట్ డాక్టర్ రుక్మిణి అన్నారు. టెక్నాలజీ ట్రాన్స్ ఫర్ అన్ డిబిఎస్ (డిప్ బ్రెయిన్ స్టిమిలేషన్' అనే అంశంపై బంజారాహిల్స్‌లోనిసిటి న్యూరోసెంటర్‌లో ఒక్కరోజు సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో జర్మనీ, ఫ్రాన్స్ దేశాల్లో డిబిఎస్‌లో వచ్చిన నూతన సాంకేతికతతో వేలాది సర్చరీలల్లో విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ స్టీఫెన్ చాబెర్టస్, డాక్టర్ జేమ్స్ వోక్‌మెన్‌తోపాటు వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బ్రెయిన్‌లో డిబిఎస్ విధానంలో పాతపద్ధతిలోనే ఫేస్‌మేకర్ అమర్చే వారని ఈపద్ధతిలో 60శాతం వరకు మాత్రమే సక్సెస్‌రేట్ ఉండటంతో రోగికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండేవన్నారు. కానీ ఇప్పుడు ఈ విధానంతో డైరెక్షనల్ లీడ్స్‌ను టెక్నాలజీ ఆధారంగా రోగికి అవసరమైన విధంగా మెదడులోఫేస్‌మేకర్‌ను అమర్చుకునే వెలుసుబాటు వచినచందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శివారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద సంబురాలు

**గన్‌ఫౌండ్రి, నవంబర్ 9, ప్రభాతవార్త :** గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్‌పై పిడియాక్టు రద్దు చేసి,బెయిల్ మంజూరు చేయడంపట్ల గోషామహల్ నియోజకవర్గం బిజెపి నాయకులు,కార్యకర్తలు,గోల్కొండ జిల్లా బిజెపి నాయకులు టపాసులు కాల్చి మిఠాయిలను పంచిపెట్టారు.బుధవారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద గొల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్,బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ,అశ్విన్,కృష్ణ టపాసులు కాల్చి,మిఠాయి లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మజ్లీస్‌కు తలొగ్గి బలవంతంగా రాజాసింగ్‌పై పోలీసుల చేత పిడియాక్టు కేసు నమోదు చేయించినట్లు దుయ్యబట్టారు. న్యాయస్థానం పిడియాక్టును రద్దు చేసి బెయిల్ ఇవ్వడంపట్ల ధర్మం గెలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

**ఉస్మాన్‌షాహి వద్ద :** ఉస్మాన్‌షాహి వద్ద బిజెపి నాయకులు బోయిని వెంకటేష్‌యాదవ్, ఎన్.ఆర్. లక్ష్మన్‌రావుగుప్త, అరుణ్‌సింగ్, శక్తిసింగ్ తదితరులు రాజాసింగ్ బెయిల్ రావడపట్ల సంతోషంతో టపాసులు పేల్చి,మిఠాయిల ను పంచిపెట్టారు.



మిఠాయి పంపిణి చేస్తున్న బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ, పాండుయాదవ్‌లు



ఉస్మాన్‌షాహి వద్ద బిజెపి నాయకుల సబరం దృశ్యం

## పార్టీ కోసం కష్టపడేవారికి తగిన గుర్తింపు : మంత్రి కేటీఆర్

**సికింద్రాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త :** టీఆర్ఎస్ పార్టీలో పని చేసేవారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని టీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మునుగోడులో జరిగిన ఎన్నికల సందర్భంగా గ్రేటర్ హైద్రాబాద్ యువజన విభాగం నుంచి ఆలకుంట హరి ఇతర నాయకులు, కార్యాకర్తలు టీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. ఈ సందర్భంగా వారు మంత్రి కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కేటీఆర్ వీరిని అభినందించి కష్టపడే వారికి తగిన ప్రాధాన్యాత కల్పిస్తామని తెలిపినట్లు ఆలకుంట హరి తెలిపారు. ఈ కార్యాక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి, గండికోట కళ్యాణ్‌కుమార్, రాజుగుప్త, పురుగుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఆలకుంట హరి తదితరులు

## కంటోన్మెంట్ బోర్డుపై ప్రభుత్వం సవతి ప్రేమ చూపుతుంది : రామక్రిష్ణ

**కంటోన్మెంట్, నవంబర్ 9, ప్రభాతవార్త :** కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సవతి ప్రేమ చూపుతుందని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె. రామక్రిష్ణ ఆరోపించారు. బిజెపి బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం 3వ వార్డులోని కార్ఖాన గణేష్ టెంపుల్ గల్లీ, చర్చి గల్లీ, తమిళ్ బస్తీ, కింద బస్తీ పరిసర ప్రాంతాల్లో ఆర్.కె.పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీలో స్థానికులు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ వంటి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామన్నారు. పెండింగ్ సమస్యలను దశాల వారిగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి టీ.ఎన్.శ్రీనివాస్, బి. ఎన్.శ్రీనివాస్, బిజెపి నాయకులు దీపక్, విజయ లక్ష్మి, అజిత్, ఉత్తరయ్య తదితరులు పాల్గొన్నారు.



3వ వార్డులో పర్యటిస్తున్న రామక్రిష్ణ

## తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం - ఎమ్మెల్యే ముఠా గోపాల్

**ధర్నాచౌక్, నవంబర్ 9, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ పథకాలు దేశానికే ఆదర్శమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గం, భోలక్‌పూర్‌లోని అంజుమన్ ఫంక్షన్‌హాల్ నందు 119 మంది లబ్దిదారులకు ఆయన రాంనగర్ కార్పొరేటర్ రవిచారి, భోలక్‌పూర్ కార్పొరేటర్ గౌసుద్దీన్ లతో కలసి షాదీ ముబారక్ చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలు పేదింటి బిడ్డలకు వరమని అన్నారు. పేదల కష్టం తెలిసిన మన ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు పేదలకోసం ప్రవేశపెట్టి, అమలుచేస్తున్నారని గుర్తుచేశారు. భోలక్‌పూర్‌లో రోడ్ల పరిస్థితి బాగోలేదని, ఒక నెలరోజులలోగా నూతన రోడ్ల నిర్మాణం చేపడతామని హామీఇచ్చారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో అనేక చోట్ల డ్రైనేజి, మంచినీటి సమస్యలు పరిష్కరించేందుకు నూతన పైప్‌లైనన నిర్మాణం చేశామని తెలిపారు. భోలక్‌పూర్‌లోని ప్రజలందరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ డిప్యూటి తహసీల్దార్ చందన, తెరాస నేతలు ముఠా జైసింహా, ముచ్చకుర్తి ప్రభాకర్, షరీఫుద్దీన్, వై.శ్రీనివాస్, రావులపాటి మోజెస్, మహ్మద్ అలీ, భాజపా నేతలు గడ్డం నవీన్, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

## వైద్యరంగానికి సిఎం కెసిఆర్ అధిక ప్రాధ్యానత

**అఫ్జల్‌గంజ్, నవంబర్ 9, ప్రభాతవార్త :** వైద్యరంగానికి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అధిక ప్రాధ్యానత ఇస్తున్నట్లు టిఎస్ఎంఐడిసి ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ నాగేందర్, వైద్యాధికారులతో కలిసి ఉస్మానియా ఆసుపత్రి ఓపి విభాగంతోపాటు, మెడికల్ స్టోర్స్‌ను తనిఖీలు చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్, వైద్యఆరోగ్యశాఖ మంత్రి టి.హారీష్‌రావులు వైద్యరంగానికి నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఇన్‌ఫ్రాస్టెక్చర్స్‌తోపాటు మందులను అందుబాటులో ఉండేవిధంగా చూస్తున్నట్లు తెలిపారు.

## జల వనరులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలి - మహాలక్ష్మీరామన్‌గౌడ్ సూచన



మంచినీటి పైప్‌లైన్‌ను తనిఖీ చేస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త :** ప్రకృతి ప్రసాదించిన జలవనరులను సక్రమంగా సద్విని యోగం చేసుకోవాల ని, వృదా చేయరా దని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మీరామ న్‌గౌడ్ సూచించారు. డివిజన్‌లోని అవం తినగర్‌లో మంచినీటి పైప్‌లైన్ లీక్ కావడంతో జలమండ లి సి బ్బంతితో ఆమె తనిఖి చేయించిన సందర్భంగా మాట్లాడారు. మనం మంచినీటి వృదా చేస్తే భావి తరాలకు అన్యాయం చేసినవారమవుతామని చెప్పారు. ఎవరైనసరే నీటిని వృదా చేయకుండా వాడుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆమె రెండు చోట్ల నీరు లీకేజిని గుర్తించి వెంటనే మ రమ్మత్తు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నగర కార్యవర్గ సభ్యులు మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మోదీ ఘనస్వాగతం పలకడానికి భారీ ఏర్పాట్లు - గౌతమ్‌రావు



ప్రసంగిస్తున్న డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ రామగుండం వస్తున్న సంద ర్భంగా బేగంపే ట విమానాశ్రయం లో ఘ నంగా స్వాగతం పల కాలని బిజెపి హైదరా బాద్ సెంట్రల్ జిల్లా అ ధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు పేర్కొ న్నారు. బిజెపి నగర కార్యాలయంలో బుధవారం నిర్వహించి న బిజెపి అంబర్‌పేట ని యోజకవర్గం సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ వనం రమేష్, జిల్లా ఇంచార్జ్ గోలి మధుసూదన్‌రెడ్డి, గద్వాల్ జిల్లా ఇంచార్జ్ వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్, కార్పొరేటర్లు వై.అమృత, ఉమా రమేశ్‌యాదవ్, అజయ్, రమేశ్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ వనం రమేశ్ తదితరులు పాల్గొన్నారు. మొదటి నుంచి కూడా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బిజెపి కట్టుబడి ఉందని, దీనిని మరోసారి నిరూపించడం కోసం మోదీ తెలంగాణకు వస్తున్నారని వివరించారు. రాష్ట్రానికి వస్తున్న ప్రధానీ మోదీ వస్తున్న సందర్భంగా అధికసంఖ్యలో కార్యకర్తలు, నేతలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ క్రమంలోనే వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



కొంతం దీపికను సన్మానిస్తున్న మహిళలు

## మహిళలు వివిధ వృత్తులలో ప్రతిభ కనబర్చాలి - కొంతం దీపిక

**కంటోన్మెంట్, నవంబర్ 9, ప్రభాతవార్త :** మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వివిధ వివిధ వృత్తులలో శిక్షణ పొంది మరి కొందరికి ఉపాధి కల్పించే విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. మారేడ్‌పల్లిలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న మహిళల సంక్షేమం కోసం ఆమె సొంత నిధులతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో శిక్షణ పొందిన మహిళలు ఆమెను అభినందించారు. శిక్షణ పొందుతున్న మహిళల నుంచి ఎలాంటి రుసుము తీసుకోకుండా ఉచింతంగా శిక్షణ అందిస్తున్నామన్నారు.

## 'మానవీయ ఉద్యమకారిణి' పుస్తకావిష్కరణ

**చిక్కడపల్లి, నవంబరు 9, ప్రభాతవార్త :** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) సీనియర్‌నాయకురాలు అల్లూరి మన్మోహిని(అమ్మాజి) రచించిన 'మానవీయ ఉద్యమకారి ణి' పుస్తకావిష్కరణ కార్యక్రమం బుధవారం బాగ్‌లింగంపల్లిలోని వీరనారి ఐలమ్మ భవన్‌లో జరిగింది. ఈ పుస్తకం రావడానికి కృషి చేసిన ఉదయలక్ష్మిలను అభినందించారు. ఈ పుస్తకాన్ని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.అరుణజ్యోతి, మల్లులక్ష్మి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకులు పి.జ్యోతి, బి.హైమావతి, డి.ఇందిరా, బి.సరళ,భారతి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.




'మానవీయ ఉద్యమకారిణి' పుస్తకాన్ని ఆవిష్కరించిన దృశ్యం




పూజలు చేసిన కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

## రాజాసింగ్‌ను విడుదల చేయాలని పూజలు

**బేగంబజార్, నవంబర్ 9. ప్రభాతవార్త :** గోషామహల్ నియోజకవర్గం బిజెపిశాసనసభ్యులు టి.రాజాసింగ్‌పై పెట్టిన పిడియాక్టు రద్దు చేసి బెయిల్ ఇవ్వాలని కోరుతూ జాంబాగ్ డివిజన్ బిజెపికార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ కోరారు. కలకత్తాలోని చారిత్ర్మాకమైన కాలికాట్ కాళీమందిర్ బ్రహ్మాన్ సంఘటన్ కమిటి ఆద్వర్యంలో కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ బెయిల్ ఇవ్వాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## రాజాసింగ్ విడుదలతో ముషీరాబాద్‌లో సంబురాలు



**ధర్నాచౌక్, నవంబర్ 9, ప్రభాతవార్త :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కు హైకోర్టు బెయిల్ మంజూరు చేయటంతో ముషీరాబాద్‌లోని బీజేపీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. బుధవారం రాజాసింగ్‌పై పీడీ యాక్ట్ తీసివేసి, కొ న్ని షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసినదే. రాజాసింగ్ విడుదల అవుతున్నాడనే వార్త బయటకు రావటంతోనే ముషీరాబాద్ నియోజకవర్గంలోని బీజేపీ, బీజేవైఎం నాయకులు రాంనగర్ చౌరస్తావద్ద టపాసులు వెలిగించి, మిఠాయిలు పంచిపెట్టారు. బీజేవైఎం నాయకులు గడ్డం నవీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈ.రాకేష్, సురేష్, ఎం.రాకేష్, నవీన్, రాజ్‌కిరణ్, సందీప్, మహేష్, వినీత్ పాల్గొన్నారు.

## పార్వతీ క్షీరలింగేశ్వరస్వామివారి సన్నిధిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**చిక్కడపల్లి, నవంబరు 9, ప్రభాతవార్త :** ఆర్టీసిక్రాస్‌రోడ్స్ శ్రీ లక్ష్మీగణపతి దేవాల యంలో కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించబోతున్నట్లు ఆలయం పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చ కుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి వివరించారు. నవంబరు 12న సాయంత్రం 4 గంటలకు మహాలింగార్చన, 14న తేనేతో అభిషేకం, 20న సామూ హిత్య సత్యనారాయణ స్వామి వ్రతాలు, 21న ఘృత శర్కరాభిషేకం, 22న భస్మార్చన, సాయంత్రం 6 గంటలకు ఉమామహేశ్వరస్వామి కళ్యాణోత్స వం, 23న మహాన్యాసం ప్రారంభం, బిల్వార్చన, అన్నపూజ, నివేదన, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ ఉంటుందన్నారు. కాగా ప్రతి రోజు ఏకవార రుద్రాభిషేకాలు, 9 గంటలకు మహాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకాలు, 6 గంటలకు ఆకాశదీప పూజ, కార్తీక పురాణ ప్రవచనాలు, 7 గంటలకు భక్తులచే దీపారాధన, 7.30 గంటలకు ప్రదోషపూజ, బిల్వార్చన, నివేదన, హారతి, మహామంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ ఉంటుంది.

## సికింద్రాబాద్ నియోజకవర్గం ఓటర్ జాబితా విడుదల



అవగాహన కల్పిస్తున్న ఎన్నికల అధికారులు

**సికింద్రాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన ముసా యిదా ఓటరు జాబితా లిస్ట్ ప్రచురించారు. దీనికి సంబందించి ఫాం 5 నోటీసును ఈఆర్ఓ 70 సికింద్రా బాద్, డిప్యూటీ కమిషనర్ దశరథ్ జీహె చ్ఎం సీ సికింద్రాబాద్ సర్కిల్ కార్యాలయంలో నోటీసు బోర్డులో ఏర్పా టు చేశారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2లక్షల 44వేల 147 మంది ఉండగా ఇందులో పురుష ఓటర్లు 1లక్షా 23వేల 421మంది, మహిళా ఓటర్లు 1లక్షా 20వేల 707ఉన్నారు. ఇతరులు 19 మంది ఉన్నట్లు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా డీఎంసీ దశరథ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం ఓటర్ల ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నది, లేనిది సరిచూసుకోవాలని కోరారు.

**కాలేజీలలో విద్యార్థులకు అవగాహన :** నోడల్ అధికారి శ్రీనాథ్ ఆధ్వర్యంలో డివిజన్‌ల వారీగా ఓటరు అవగాహన కార్యాక్రమాలు నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును ఎలా నమోదు చేసుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యాక్రమంలో ఎమ్‌సీ అజయ్, ఎన్నికల విభాగం ఇంచార్జి కే. భుజేందర్‌బాబు, సీటులు ప్రేమ్‌చంద్, ఉమ, వరుణదేవి, లక్ష్మీ, శ్రవణి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**చిక్కడపల్లి, నవంబరు 9, ప్రభాతవార్త :** చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో కార్మికమాస పవిత్రోత్సవాలను పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణస్వామి వ్రతమహోత్సవాలను నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు మహాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, ఏకాదశరుద్రాషేకాలు నిర్వహించిన అనంతరం కార్తీక సోమవారం సందర్భంగా ఆకాశదీపోత్స వం, ప్రదోషకాలపూజ కార్యక్రమాలను నేత్రపర్వంగా నిర్వహించారు. ఆలయం అర్చకులు కె.కృష్ణమూర్తి, బుగ్గా లక్ష్మీపతిశర్మ, కందాళ వేంకటాద్రి, ఆచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో ఆలయం పునర్నిర్మాణ కమటీ చైర్మన్ మురళీప్రసాద్, ఈవో మాచర్ల దేవనాథం తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పర్యటనను వ్యతిరేకించాలి

**సైఫాబాద్ :** రాష్ట్ర విభజన హామీలను నేరవేర్చకుండా తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోదీ పర్యటనను ప్రజలు వ్యతిరేకిం చాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర రావు పిలుపునిచ్చారు. రాష్ట్రం విడిపోయి 8 సంవత్సరాలు దాటిందని, ఇంతవరకు విభజన హామీలను అమలు చేయకుండా పేరుకు మాత్రమే సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నదని ఆయన ఆరోపించారు. కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నదని, అన్ని సంస్థలను కార్పోరేట్, ప్రైవేటు సంస్థలకు అప్పగించి కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నదని, కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. మోదీ గో బ్యాక్ అంటూ ప్రజలు నినదించాలని కోరారు.

## మోదీజీ ..ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఏవీ ..? - టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం ప్రతిసంవత్సరం 2కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేస్తుందని టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లుశ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఓయూ జేఏసీ చైర్మన్ ఎల్చల దత్తాత్రేయ, బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకట్, టిజివిపి అధ్యక్షులు నక్క శ్రీశైలంతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు గత 8ఏళ్లలో పరిశోధనలకు ఇచ్చి ఫెల్లోసిప్‌లపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రానికి ఒక్కటి కూడా కేటాయించకుండా అన్యాయం చేసిన మోదీకి తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదన్నారు. విద్యావ్యవస్థలను బ్రష్టు పట్టించి స్వామీజీలను సన్యాసులను ప్రోత్సహించడం సరైన పద్ధతి కాదని ఇలాంటి కాజకీయం చేయడం సమజసం కాదని హెచ్చరించారు. అలాగే గిరిజన యూనివర్సిటీ ఏర్పాటులో కూడా తీవ్ర అన్యాయం జరిగిందని మరో హైదరాబాద్‌ను సృష్టించే శక్తి ఉన్న ఐటిఐఆర్ ప్రాజెక్టు రద్దు చేసినందుకు తమనిరసన తెలపాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. మోదీ పర్యటన సందర్భంగా అన్ని యూనివర్సిటీలల్లో నల్లజెండాలతో నిరసన తెలపాలని పిలుపునిచ్చారు.




సమావేశంలో మాట్లాడుతున్న గెల్లు శ్రీనివాస్

## మత సామరస్యం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి - సౌత్ జోన్ డిసిపి సాయి చైతన్య

**చార్మినార్, నవంబరు 9, ప్రభాతవార్త :** మత సామరస్యం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్య అన్నారు. పాత బస్తీ ఘాన్సీ బజార్‌లోని గాయత్రీ భవనంలో బుధవారం రాత్రి సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సౌత్ జోన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి సాయి చైతన్య మాట్లాడుతూ ప్రజల సహకారంతో అన్ని పండుగులు ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ అడిషనల్ డిసిపి సయ్యద్ రఫీక్, చార్మినార్ ఎసిపి బిక్షంరెడ్డి, మీర్‌చౌక ఎసిపి ప్రసాదరావు, ఫలక్‌నుమా డిసిపి షేక్ జహంగీర్, సంతోష్ నగర్ ఎసిపి శ్రీనివాస్‌రెడ్డి, చార్మినార్ సిఐ గురునాయుడు, హుస్సేనీఆలం సిఐ నరేష్ కుమార్, కాలాఫత్తర్ సిఐ బుచ్చయ్య, చార్మినార్ డిఐ మల్లేషం, సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటి సౌత్ జోన్ అధ్యక్షులు శ్రీ కిషన్ శర్మ, ప్రతినిధులు శశికాంత్ అగర్వాల్, నారాయణ రెడ్డి, సల్మాన్ షరీఫ్, అనిసుల్ రెహ్మాన్, టిప్పుసోనీ, బిఎల్ నర్సింహగౌడ్, ఖాజా గాజియాయుద్దీన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సౌత్ జోన్ డిసిపి సాయి చైతన్య,పోలీస్ అధికారులు

## నిజాయితీ చాటుకున్న యువకుడు

**పుల్కల్, నవంబరు 9, ప్రభాతవార్త:** ద్విక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో రోడ్డుపై దొరికిన సెల్ ఫోన్ (రెడ్ మి స్మార్ట్ ఫోన్)ను బాధతులకు అందించి తననిజాయితీ చాటుకున్న సంఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... పుల్కల్ మండలానికి చెందిన బోయిని నర్సింలు ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో అదుపు తప్పి పడిపోగా తన జేబులో ఉన్న రెడ్ మి స్మార్ట్ ఫోన్ కింద పడిపోయింది. పడిపోయిన ఫోన్‌ను గమనించకుండా నర్సింలు తన దారిన వెళ్లిపో యాడు. చౌటకూరుకు చెందిన దాసరి ప్రేమ్‌కుమార్ అటుగుండా సంగారెడ్డికి ద్విక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో రోడ్డుపై పడి ఉన్న ఫోన్‌ను గమనించి ఫోన్‌లో నంబర్ల ఆదారంతో తిరిగి ఫోన్‌ను నిజాయితీగా అందించి అందరిచే శభాష్ అనిపించుకున్నాడు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

**సంగారెడ్డి, నవంబర్ 9, ప్రభాతవార్త:** పేదింట్లో ఆడపిల్ల పెళ్ళి భారం కాకూడదన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. బుధవారం అమీన్‌పూర్ మండల రెవెన్యూ కార్యా లయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు శాలువతో సన్మానించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన 26మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి పంపిణి చేశారు. ఈ సమావేశంలో అమీన్‌పూర్ జడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, తహసీల్దార్ దశరథ్, ఆయా వార్డుల కౌన్సి లర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

### గుమ్మడిదలలో..



గుమ్మడిదలలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**గుమ్మడిదల, నవంబర్ 9, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా మంజూరైన 23 లక్షల రూపాయల విలువైన చెక్కులను బుధవారం సాయంత్రం పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పిటీసీ కుమార్ గౌడ్, ఎంపీడీవో చంద్రశేఖర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కందిలో 11న యునాని వైద్య శిబిరం

**కంది, నవంబరు 9, ప్రభాతవార్త:** ఈ నెల 11న మండల కేంద్రమైన కందిలో యునాని వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్యాంప్ ఇంచార్జి డాక్టర్ శ్యామ్ సుందర్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కందిలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోనిర్వహంచే యునాని మెడికల్ క్యాంకుకు నిజామియా టిబ్బి మెడికల్ కళాశాల, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి డాక్టర్ శ్యామ్ సుందర్ ప్రసాద్ సూచించారు.

## విద్యుత్‌నగర్ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయండి

**మాదాపూర్ డిసిపి శిల్పవలి**



విద్యుత్‌నగర్‌లో కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసిన మాదాపూర్ డిసిపి శిల్పవల్లి, పోలీస్ అధికారులు

**సంగారెడ్డి, నవంబర్ 9, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సి పాలిటీ పరిధిలోని విద్యుత్ నగర్ కాలనీని బుధవారం మాదాపూర్ డిసిపి శిల్పవల్లి స్థానిక అధికారులతో కలిసి సందర్శించారు. కాలనీలో దొంగతనాలు నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని లచ్చిరాం నాయక్‌ను కోరారు. సీసీ కెమెరాలను ఏర్పాటుకు పోలీసుల ఆధ్వర్యంలో గతంలో తెల్లాపూర్ జరిగిన సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ చెప్పడం జరిగిందిని ఆమె గుర్తు చేశారు. విద్యుత్ నగర్ కాలనీలో ఉన్న కౌన్సిలర్లు సీసీ కెమెరా ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు.

### స్టోర్‌ను ప్రారంభించిన అసుస్

దేశవ్యాప్తంగా బ్రాండ్ యొక్క వాణిజ్యం మరింతగా విస్తరించడంలో భాగంగా తైవనీస్ సాంకేతిక సంస్థ అసుస్ ఇండియా నేడు తమ ప్రత్యేకమైన బ్రాండ్ స్టోర్‌ను తిరుపతిలో ప్రారంభించారు. ఈ స్టోర్‌లో కంపెనీ యొక్క ఎలక్ట్రానిక్స్ మరియు కంప్యూటర్ హార్డ్‌వేర్ అందుబాటులో ఉంటుంది. వీటిలో అసుస్ ప్రతిష్టాత్మక మైన ఉత్పత్తులు అయినటువంటి వివోబుక్, జెన్‌బుక్,జెన్‌బుక్-ఫ్లిప్, డెస్క్‌టాప్‌లు, రిపబ్లిక్ ఆఫ్ గేమర్స్ ల్యాప్‌టాప్స్ ప్రదర్శించనున్నారు. తిరుపతినగర నడిబొడ్డున ఈ నూతన ఎక్స్‌క్లూజివ్ ప్రీమియం స్టోర్ ఉంది.

# ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన విద్య : ఎమ్మెల్యే



పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**సంగారెడ్డి, నవంబరు 9, ప్రభాతవార్త:** ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే విద్యార్థులు మెరుగైన విద్యను అందుకునే అవకాశం ఉంటుందని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఘనాపూర్, నందిగామ, పోచారం, రుద్రారం గ్రామాల్లో 2కోట్ల 89లక్షల రూపాయల అంచనా వ్యయతంతో అభివృద్ధి పనుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమంతో పాఠశాలలను బలోపేతం చేస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రభుత్వ నిధులతో పాటుసిఎస్ఆర్ నిధులతోఅభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధులను కేటాయిస్తున్నామన్నారు. ఘనాపూర్‌లో గ్లాండ్ ఫార్మ పరిశ్రమ సహకారంతో 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణం చేయనున్నట్లు వివరించారు. గత ప్రభుత్వాల హయాంలో నిర్లక్షానికి గురైన గ్రామాలను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వార నియోజకవర్గంలోని 55 పాఠశాలల్లో పనులు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు సుప్రజా వెంకట్‌రెడ్డి, సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిడిఓ బన్సీలాల్, టిఆర్ఎస్ నాయకులు దశరత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పాండు, ఆయా గ్రామాల సర్పంచులు కావ్య కాశిరెడ్డి, ఉమాపతి గోపాల్, సుమతి రామచందర్, జగన్, సుధీర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు నీనా చంద్రశేఖర్‌రెడ్డి, రాజు నాగలక్ష్మి, లక్ష్మణ్, బిక్షపతి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడల ప్రోత్సాహానికి ప్రభుత్వం చేయూత

## రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో ఎమ్మెల్యే మాణిక్‌రావు



రాష్ట్ర స్థాయి గురుకుల బాలికల క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**సంగారెడ్డి, నవంబరు 9, ప్రభాతవార్త:** క్రీడల ప్రోత్సాహానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం, చేయుత అందిస్తోందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. బుధవారం జహీరాబాద్ సమీపంలోని రంజోల్ గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రాష్ట్ర స్థాయి క్రీడలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల గౌరవ వందనం ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి క్రీడాకారులను టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సాహిస్తోందన్నారు. రాష్ట్రంలోని 3వందలకు పైగా గల గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి చేయడంతో పాటు క్రీడాకారులుగా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకునేందుకు అవకాశాలు కల్పిస్తోందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు. పాఠశాలలో స్టేజి నిర్మాణానికి, ఇతర అవసరమైన పనులను పూర్తి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని ప్రిన్సిపాల్ విద్య విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే ప్రకటించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాలల ఓఎస్‌డి రెడ్డి, ఆర్‌సిఓ భీమయ్య, అడిషనల్ సెక్రటరీ పార్వతి దేవి, స్పోర్ట్స్ ఇంచార్జి రామ్ లక్ష్మణ్, కళ్యాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు అల్లాడి నర్సింలు, మంకాల్ సుభాష్, పట్టణ టిఆరఎసన అధ్యక్షులు ముహియోద్దిన్, కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీలా వెంకటేశం, నాయకులు జి విజయ్‌కుమార్, వైద్యనాథ్, మున్సిపల్ కమీషనర్ సుభాష్‌రావు, రాష్ట్రంలోని ఆయా పాఠశాలల క్రీడాకారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### రంజోల్‌లో...

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు జహీరాబాద్ ప్రాంతం నెలవైంది. జహీరాబాద్‌లో తొలి మారు రాష్ట్ర స్థాయి పోటీలు కొనసాగుతుండటంతో క్రీడాకారులు, యువత ఆనందోత్సవాలకు లోనయ్యారు. బుధవారం రంజోల్ గ్రామంలోని గురుకుల బాలికల పాఠశాలలో 8వ రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలను జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లోని బాలికల గురుకుల పాఠశాలల క్రీడాకారులు చేరుకోవడంతో జహీరాబాద్ పట్టణం క్రీడాకారులతో అట్టహాసంగా మారింది. క్రీడా పోటీలను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించాల్సి ఉండగా మంత్రి పర్యటన రద్దు కావడంతో స్థానిక శాసన సభ్యులు మాణిక్‌రావు పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో క్రీడాకారులు, ఆయా బాలికల గురుకుల పాఠశాలల సిబ్బంది, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రంజోల్‌లో ప్రారంభమైన రాష్ట్ర స్థాయి బాలికల క్రీడా పోటీల దృశ్యం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డిఎస్‌పి భీమ్‌రెడ్డి

## క్రీడాకారులు క్రీడా స్పూర్తిని చాటాలి : డిఎస్‌పి

**సంగారెడ్డి, నవంబరు 9, ప్రభాతవార్త:** ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్పూర్తిని చాటాలని పటాన్‌చెరువు డిఎస్‌పి భీమ్‌రెడ్డి సూచించారు. గీతం బిజినస్ స్కూల్ ఆధ్వర్యంలో లక్ష్య పేరిట 3 రోజుల పాటు నిర్వహించనున్న అంతర్-కళాశాల క్రీడా పోటీలను బుధవారం డిఎస్‌పి క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. కబడ్డీ, ఫుట్ బాల్ క్రీడాకారులైన డిఎస్‌పి భీమ్‌రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. గీతమ్‌లో క్రీడామైదానం పెద్దగా ఉండటం క్రీడాకారుల అదృష్టమని, అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. క్రీడలను మేనేజ్‌మెంట్ విద్యార్థులు సద్వినియోగంచేసుకుని తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని చాటుకోవాలని జీఎస్‌బీ డైరెక్టర్ ప్రొఫెసర్‌కరుణాకర్ బి సూచించారు. గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ నారాయణరావు చౌదరి వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించారు. అంతకు ముందు క్రీడాకారులతో ప్రమాణం చేయించి క్రీడా జ్యోతి రిలే పరుగును ఎంబీఏ విద్యార్థి కౌశిక్ ఆరంబించారు. ఆయా జట్టలోని కెప్టెన్లు, క్రీడాకారులందరిని అతిథులకు పరిచయం చేశారు. పోటీల్లో భాగంగా టోపాజ్,-ఎమరాల్డ్ జట్లమధ్య క్రికెట్ పోటీని అథితులు లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, పటాన్‌చెరువు సిఐ ఎన్ వేణుగోపాల్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలి

**-న్యాయమూర్తి హనుమంతరావు**

**సంగారెడ్డి, నవంబరు 9, ప్రభాతవార్త:** భారత దేశంలో అమలవుతున్న చట్టాలు, రాజ్యాంగం, న్యాయ వ్యవస్థపై ప్రతి ఒక్కరికి కనీస అవగాహన ఉండాల్సి న అవసరం అవశ్యం అని న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి జె హనుంతరావు అన్నారు. బుధవారం న్యాయ సేవా దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో పట్టపరమైన అవగాహన ద్వారా పౌరుల సాధికారత, వారికి చేరువ కావడం-దేశ వ్యాప్త ప్రచారం అనే అంశంపై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. బాలలు, చట్టపరమైన భద్రతల గురించి జిల్లా న్యాయమూర్తి హనుమంతరావు వివరించారు. పైసా ఖర్చు లేకుండా న్యాయ సేవా సాధికార సంస్థను ఆశ్రయిస్తే రాజీకుదురుస్తుందన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్‌ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ సునీల్‌కుమార్ న్యాయమూర్తి హనుమంతరావును ఆహ్వానించగా స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఎస్ కుమార్ వందన సమర్పణ చేశారు.



రెడ్డిపల్లిలో సైబర్ నేరగాళ్లపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

## రెడ్డిపల్లిలో సైబర్ నేరగాళ్లపై అవగాహన సదస్సు

**అల్లాదుర్గం, నవంబర్ 9, ప్రభాతవార్త:** అల్లాదుర్గం మండలం రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం నాడు మహిళా సంఘాల సభ్యులకు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా తగుజాగ్రత్తగా ఉండాలని మెదక్ జిల్లా విడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అజయ్ కుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రతి ఒక్క బ్యాంక్ ఖాతాదారులకు వివిధ రకాల జీవితభీమా సౌకర్యాలపై వివరించారు. మహిళ సంఘాల సభ్యులు నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆర్థిక, అక్షర్యాసత కేంద్రం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, ఓటిపి, ఏటియం పాస్‌వార్డులు, పిన్‌నెంబర్లు, ఎక్స్‌ఫైర్‌డేట్లు ఎప్పుడు ఎవరితో చేప్పకూడదన్నారు. ఆన్‌లైన్ మోసాలకు ప్రలోభాలపాట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. అవాంచిత లింక్‌లను క్లిక్ చేయకుడదని, అనవసరపు ఎపిపి రుణాలు తీసుకోకుదని తెలిపారు. ఆర్థిక మోసాలకు గురైనప్పుడు 1930 నెంబర్‌కు, 100కు డయల్ చేసి తెలియజెస్తే మన డబ్బులు తిరిగివచ్చే అవకాశం ఉందన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చందడానికి సూచనలు చేస్తూ, పొదుపు, బడ్జెట్ ప్లానింగ్ డబ్బు వృధాచేయకూడదని అవగాహన కల్పిస్తూ, బ్యాంక్‌లలో ఉన్నటువంటి పథకాలైన పీఎంఎస్‌బివై, పీఎంజెజెవై, ఏపీవై, ఆర్‌యుపిఎవై, ఏటియం కార్డు, సుకన్య సంవృద్ధి యోజన, ఈ-శ్రామ్ వంటి చాలతక్కువ డబ్బులతో ఇన్స్‌రెన్స్‌ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు ఎం అజయ్‌కుమార్, కె మహేశ్వర్ గౌడ్, సిసి బాబురావు, శివకుమార్, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నాణ్యతలో రాజీ పడొద్దు

**రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 9, ప్రభాతవార్త:** రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడొద్దని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ అన్నారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని 6, 25 వార్డులో 18 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభించిన రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ వార్డులో ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని సీఎం కేసీఆర్ సంగారెడ్డి మున్సిపాలిటీకి 50 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సోహెల్, తెరాస నాయకులు బొంగులరవి, విజేందర్‌రెడ్డి, కౌన్సిలర్ సాబేర్, జవిద్, అలీ, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, అజ్జు, మసూద్, తెరాస పార్టీ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న చింత ప్రభాకర్



మిర్జాపూర్ పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న డిప్యూటీ డిఎంహెచ్‌ఓ

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శంకర్**

**న్యాల్‌కల్, నవంబరు 9, ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్ (బి) గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శంకర్ పరిశీలించారు. ఆస్పత్రికి లోని రికార్డులను పరిశీలించి ఆస్పత్రి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది మర్యాదగా మాట్లాడాలని సూచించారు. ప్రజల ఆరోగ్యానికై చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ రవికుమార్, రమణ, ఆస్పత్రి సూపర్‌వైజర్లు శామల, మల్కాపురం మల్లికార్జున్, దేవి తదితరులు ఉన్నారు.

## ఇర్‌పల్లిలో విద్యార్థులకు టీకాలు

**నాగల్‌గిద్ద, నవంబరు 9, ప్రభాతవార్త:** మండలంలోని ఇరక్‌పల్లిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ధనుర్వాతం, కంఠస్పరివాదుల నుంచి రక్షణ కల్పించేందుకు ఆస్పత్రి సిబ్బంది టీకాలు వేశారు. 10 నుంచి 16 సంవత్సరాల విద్యార్థులు విధిగా టీకాలు వేసుకోవాలని ఆస్పత్రి బాధ్యులు వివరించారు. ఏఎన్ఎం లక్ష్మి, ఆశ వర్కర్ కవిత, గౌతమ్ సిద్దు, ఉపాధ్యాయులు సంతోష్, రామకృష్ణ, అంగన్‌వాడి ఆయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దృశ్యం

**సంగారెడ్డి, నవంబరు 9, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురై అవస్థలు పడుతున్న ఎల్లయ్యను పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పరామర్శించి వైద్య చికిత్సల కొరకు తన వంతుగా 50వేల రూపాయల చెక్కును అందచేశారు. మండలంలోని పోచారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఎల్లయ్య అనారోగ్యంతో అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పోచారం గ్రామంలోని ఎల్లయ్య ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే బాధితుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడగితెలుసుకోవడంతో పాటు 50వేల రూపాయల చెక్కును అందచేశారు.

## నేటి నుంచి మనూర్‌లో దర్గా ఉత్సవాలు



మనూర్‌లో ఉత్సవాలకు ముస్తాబైన దర్గా

**మనూర్, నవంబరు 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో ఈ నెల 10వ తారీఖు నుంచి దర్గా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ బాధ్యులు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. దర్గాను, దర్గా పరిసరాల్లోని బొమ్మలను అందంగా ముస్తాబు చేశారు. ఈ నెల 10న దర్గాకు గంధాల ఊరేగింపు, 11న దీపారాధన, కవాలి, కార్యక్రమాలు ఉంటాయన్నారు. గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకునే అవకాశం ఉండటంతో దర్గా పరిసరాల్లో తగు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## 14న స్థలం బహిరంగ వేలం జిల్లా కలెక్టర్ నిఖిల

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** వికారాబాద్ మండలంలోని గంగారాం,ఆలంపల్లిలో గల ఆహ్లాదకర పరిసర ప్రాంతాలలో ఎటువంటి చి క్కులు లేని ఓపెన్ ల్యాండ్‌ను మీ సొంతం చేసుకు నేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ స్వగృ హ ఆధ్వర్యంలో ఈ నెల 14న ఉదయం 11 గంట లకు నిర్వహించనున్న బహిరంగ వేలం పాటలో పాల్గొని స్థలం తమ సొంతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిఖిల తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్ట ర్ నిఖిల మాట్లాడుతూ..వికారాబాద్ మండలం గం గారంలో గల 3.5 ఎకరాల స్థలం వికారాబాద్ పట్టణ నుండి ద్యాచారంకు వెళ్లే మార్గంలో 475 మీటర్ల దూరంలో ఉంటుందని, స్థానిక ఎమ్మెల్యే స్టే షన్ మరియు బస్సు స్టేషన్ నుండి 3.2 కిలోమీ టర్ల దూరంలో ఉంటుందన్నారు.సాప్ కళాశాల నుండి 1.1 కిలోమీటర్ల దూరంలో కోర్టు కాంప్లెక్స్ పక్కన వికారాబాద్ పట్టణానికి చాలా దగ్గరగా ఆహ్లాదకర వాతావరణంలో ఉంటుందని తెలిపారు. అలాగే ఆలంపల్లిలో గల 15 ఎకరాల స్థలం కూడా చాలా ఆహ్లాదకర వాతావరణంలో ఎలాంటి చిక్కు లు లేని స్థలం వికారాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ బస్సు స్టేషన్ నుండి 7.6 కిలోమీటర్ల దూ రంలో ,అనంతగిరి గట్టుకు 600మీటర్ల దూరంలో ప్రశాంతమైన చక్కని వాతావరణంలో ఉంటుం దని అన్నారు. వికారాబాద్ మండలం గంగారం గ్రామంలో 3.5 స్థలానికి, ఆలంపల్లిలో గల 15 ఎకరాల స్థలానికి భౌతిక వేలం కొరకు ప్రీ బిడ్డింగ్ సమావేశం ఈ నెల 11న స్థానిక ఆర్‌డిఓ కార్యాల యంలో నిర్వ హించడం జరుగుతుందన్నారు.ఆసక్తి గలవారు ఇట్టి సమావేశంలో పాల్గొని పూర్తి వివరాలు సేకరించుకోవచ్చు అన్నారు.వేలం పాటలో పాల్గొనడానికి ధారావత్తు సొమ్ము రూ.10వేలు డిడి రూపంలో జిలా కలెక్టర్,వికారాబాద్ పేరున ఈనెల 13 వరకు అందజేయాలని సూచించారు.ఈ నెల 14న వికారాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు బహి రంగ వేలం నిర్వహించడం జరు గుతుందన్నారు. ఎకరానికి కనిష్ట ధర 55 లక్షలుగా నిర్ధారించినట్లు తెలియజేశారు.ఇతర వివరాలకు 7993455775,9908143341,9000547566లకు సంప్రదించాలని అదే విధంగా జిల్లా వెబ్ సైట్‌లో పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు.

### విజయవంతంగా అమ్మోనియా ఎనర్జీ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్ మిషన్

అమ్మోనియా ఎనర్జీ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు మంగళూరు కెమికల్స్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ టీఎం మురళీధరన్ తెలిపారు. అడ్వెం ట్జ్ గ్రూప్ కంపెనీ అయిన జువారీ ఆగ్రో కెమికల్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ మంగళూరు కెమికల్స్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ అన్నారు. 50 ఏళ్లకుపైగా చరిత్ర కలిగిన ఎంసిఎఫ్ ఆధునిక ప్లాంట్లతో సమానంగా ఇంధన సామర్థ్యాన్ని సాధించిందన్నారు.

# బాలల హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**పెద్దేముల్, నవంబరు 9, ప్రభాతవార్త:** బాలల వ్యక్తిగత జీవించే హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ మహేష్ హెచ్చరించారు. బుదవారం పెద్దేముల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన చైల్డ్‌లైన్ మండల అడ్వైజరీ బోర్డు సమావేశానికి తహసిల్దార్ మహేష్ చైర్మెన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహేష్, యంపిపి అనురాధ, జడ్‌పిటిసి దారాసింగ్, యంపిడిఓ లక్ష్మప్ప, పిహెచ్‌సి డాక్టర్ నిషిత,ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన రెండు నెలల కొకసారి బాలల పరిరక్షణ కమిటి సమావేశం తప్పనిసరి నిర్వహించాలని అన్నారు. బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించే భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు.బాల్య వివాహాలను రూపుమాపేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. లైంగిక దాడులకు, ఈవ్ టీజింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అడ్కిచెర్ల, పాషపూర్ గ్రామాలకు సరియైన సమాయానికి బస్సులు నడపకపోవడం వల్ల విద్యార్థులు బడికి రావడంలేదని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అంతేగాకుండా పెద్దేముల్ బిసి హాస్టల్‌కు మిషన్ భగిరథ నీరు రావడంలేదని, దీంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడంలేదని వార్డెన్ సంగమేశ్వర్ విన్నవించారు. యంపిఓ సుష్మ, ఏపిఓ లక్ష్మి, కేజీబివి ప్రిన్సిపాల్ రాజేశ్వరీ, గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు రవి, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ నర్సిములు గౌడ్ పాల్గొన్నారు.